PRABHATA GAMANAM
# ప్రభాత గమనం
తెలుగు దినపత్రిక

ప్రభాత గమనం
జర్నలిస్టుగా....ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయాలనుకుంటున్నారా ?
విలువలతో కూడిన జర్నలిస్టుగా... ఆత్మగౌరవంతో పాత్రికేయుడుగా సాగాలనుకుంటున్నారా...
ప్రభాత గమనం తెలుగు దినపత్రిక మీకు ఆహ్వానం పలుకుతుంది. ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన విలేకరులు వెంటనే సంప్రదించండి.
ఫోన్ : 7780470374

హైదరాబాద్ | సంపుటి : 04 | సంచిక : 315 | మంగళవారం | 1 - 09 - 2026 | ఎడిటర్ : రవిచంద్ర | పేజీలు : 8 | వెల : 4

# కేసముద్రంలో అభివృద్ధి పనుల జాతర.

**- నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం....**

**- మున్సిపల్ కార్యాలయం నిర్మాణ పనులకు భూమి పూజ...**

**- రైతు, పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం.**

**మంత్రి పొంగులేటి....**







**కేసముద్రం ఆగస్టు 31(ప్రభాత గమనం):**

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం సోమవారం నాడు సరికొత్త ప్రగతి కాంతులతో మెరిసిపోయింది. ఒకే రోజున కోట్లాది రూపాయల విలువైన ప్రజా ఉపయోగకరమైన భవనాల శంకుస్థాపన, నూతన సబస్టేషన్ ప్రారంభోత్సవాలతో పండుగ వాతావరణం సంతరించుకుంది. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు తరలిరావడంతో ఈ ప్రగతి వేదిక స్థానిక ప్రజల్లో సరికొత్త భరోసాను నింపింది.

**- నాణ్యమైన విద్యుత్ సరఫరాకు శ్రీకారం...**

కేసముద్రం చుట్టుపక్కల ప్రాంతాల రైతాంగానికి, ప్రజలకు లో-వోల్టేజీ సమస్యల నుండి శాశ్వత విముక్తి కల్పిస్తూ రూ.1 కోటి 90 లక్షల భారీ వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని (సబ్‌స్టేషన్) మంత్రులు అధికారికంగా ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. కేవలం సబ్ స్టేషన్ ప్రారంభించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని చాటుతూ సబ్‌స్టేషన్ ప్రాంగణంలో మంత్రులు, అధికారులు కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.

**- ఇంటి ముంగిటకే పాలన.. నూతన భవన నిర్మాణాల శంకుస్థాపన జోరు...**

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తూ, పారదర్శకమైన పాలన అందించడమే ధ్యేయంగా పలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపనలు చేశారు.రూపాంతరం చెందుతున్న కేసముద్రం ప్రగతికి ప్రతీకగా నిలిచే మున్సిపల్ కార్యాలయ నూతన భవనానికి భూమి పూజ చేశారు.ప్రజల దశాబ్దాల కోరికను మన్నిస్తూ నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు మండలాల తహసీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు 6కోట్ల 75 లక్షలతో నిర్మాణంనకు సంబంధించిన శిలాఫలకాలను మంత్రులు ఆవిష్కరించారు.ఈ కార్పొరేట్ తరహా భవనాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రజలకు పాలనా పరమైన కష్టాలు తీరనున్నాయి.

**- నారాయణపురం రైతన్నల కళ్లల్లో ఆనంద బాష్పాలు...**

ఈ మొత్తం ఉత్సవంలో మానవీయమైన, అత్యంత కీలకమైన ఘట్టం నారాయణపురం గ్రామ రైతుల జీవితాల్లో వెలుగులు నింపడం. ఎన్నో దశాబ్దాలుగా తరతరాలుగా సాగు చేసుకుంటున్నా హక్కు పత్రాలు లేక అవస్థలు పడుతున్న నారాయణపురం రైతులకు మంత్రుల హస్తాల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. మా దశాబ్దాల కల ఇన్నాళ్లకు నెరవేరింది.. మా భూమికి మేమే యజమానులమయ్యాం అంటూ రైతన్నలు ఆనంద బాష్పాలతో ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలపడం అక్కడి వారిని కదిలించింది.కేసముద్రం చారిత్రాత్మక ప్రగతి సభకు రాష్ట్ర స్థాయి మంత్రులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రధాన ప్రజాప్రతినిధులంతా ఏకతాటిపైకి వచ్చారు.రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత బిఆరెస్ తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఇచ్చిన వాగ్దానాలను ఏ మేరకు అమలుచేసిందో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రజా ప్రభుత్వం ఏమిచేస్తుందో మీకు కండ్లు ఉంటే చూడండి. ఏమి చెపుతున్నామో చెవులు ఉంటే వినండి అని ఏద్దేవాచేశారు.ఇంకెంతకాలం తెలంగాణ ప్రజల్ని అబద్దాలతో మోసం చేస్తారని విమర్శించారు. ఇప్పటికైనా మీరు మారితే మీకు ఎంతో కొంత ఆదరణ ఉంటుందని, తీరు మారకపోతే మీకు వచ్చే ఎన్నికల్లో మీ బతుకు ఏంటో తెలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ హాజరు కాగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కార్యక్రమం ను అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాశబరీష్,ఎమ్మెల్యే లు కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఉన్నతాధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## అధికారిక వేదికపై జిల్లా మంత్రి ఫొటోకు చోటేది?

### కేసముద్రం కార్యక్రమంలో కొండా సురేఖ ఫొటో గల్లంతు..

### మరోసారి చర్చకు దారితీసిన వ్యవహారం

**మహబూబాబాద్, ఆగస్టు 31 (ప్రభాత గమనం):**



# పంటల వైవిధ్యీకరణతోనే రైతులకు స్థిరమైన ఆదాయం

- ముల్కనూర్ రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమం
- హాజరైన డాక్టర్ దిలీప్ కుమార్, వ్యవసాయ అధికారులు




గార్ల,ఆగస్టు 31 (ప్రభాత గమనం ):

ప్రస్తుతం నీటి వనరులు పరిమితంగా ఉన్నందున రైతులు సాంప్రదాయ పద్ధతులకు స్వస్తి చెప్పి, నీటి పొదుపు పద్ధతులు మరియు పంటల వైవిధ్యీకరణ ద్వారా తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయం పొందవచ్చని మల్యాల కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ దిలీప్ కుమార్ సూచించారు.?సోమవారం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ) ఆధ్వర్యంలో ముల్కనూర్ రైతు వేదికలో “తక్కువ నీటితో -- తక్కువ పెట్టుబడి: స్థిరమైన వ్యవసాయ విధానాలు” అనే అంశంపై రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు కేవలం ఒకే పంటపై ఆధారపడకుండా పంటల మార్పిడి పద్ధతులు, అంతర పంటలు, ఉద్యానవన పంటలతో పాటు పాడి, కోళ్ళు వంటి అనుబంధ వ్యవసాయ కార్యకలాపాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడినిచ్చే పంటలను ఎంచుకోవాలని, భూసారాన్ని పెంచేందుకు సేంద్రియ మరియు జీవన ఎరువుల వినియోగాన్ని పెంచాలని కోరారు. నీటి వినియోగాన్ని తగ్గించేందుకు బిందు (డ్రిప్), తుంపర (స్ప్రింక్లర్) వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను తప్పనిసరిగా అమర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కేవీకే శాస్త్రవేత్త శ్రీమతి సుహాసిని మాట్లాడుతూ... కూరగాయల సాగులో తీసుకోవాల్సిన సమగ్ర యాజమాన్య పద్ధతులు, విత్తన శుద్ధి మరియు దిగుబడి పెంచే సాంకేతికతలపై రైతులకు వివరించారు. అలాగే సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణ చర్యల ద్వారా పెట్టుబడి ఖర్చులను ఎలా తగ్గించుకోవచ్చో నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారి భరత్, మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, వ్యవసాయ విస్తరణ అధికారులు పూజిత, మేఘనలతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సర్పంచులను అడ్డుకున్న పోలీసులు

- పంచాయతీలకు నిధులు విడుదల చేయాలి..
- పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ
- జిల్లా అధ్యక్షుడు వాంకుడోత్ రవి నాయక్.....




ఆగస్టు 31 (ప్రభాత గమనం):గ్రామ పంచాయతీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందించేందుకు వెళ్తున్న తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీకి చెందిన సర్పంచులను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. సోమవారం కేసముద్రం మండలంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, బిచ్చ నాయక్ తండా సర్పంచ్ వాంకుడోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో కేసముద్రం మండలంలోని పలువురు సర్పంచులు మంత్రికి వినతిపత్రం అందించేందుకు బయలుదేరారు. అయితే వారిని పోలీసులు మార్గమధ్యలో అడ్డుకుని కేసముద్రం సీఐ సత్యనారాయణ కార్యాలయానికి తరలించి అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా రవి నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని, ఇప్పటికే చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు శాంతియుతంగా వినతిపత్రం సమర్పించేందుకు వెళ్తున్న సర్పంచులను పోలీసులు అడ్డుకోవడం బాధాకరమని ఆయన అన్నారు. గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మౌలిక వసతుల కల్పనలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమని, నిధుల కొరతతో సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం సర్పంచుల సమస్యలపై సానుకూలంగా స్పందించి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కురవి మండల అధ్యక్షుడు రమేష్ నాయక్‌తో పాటు కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు విజయలక్ష్మీనారాయణ, మహేష్, సునీత కుమారస్వామి, వీరన్న, బాలోజీ, జ్యోతి పవన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో భూసేకరణకు అడ్డుకట్ట వేయాలి

## మున్నేరు పాలేరు అనుసంధాన కాలువను నిలిపివేయాలి:

## తెలంగాణ విద్యావంతుల వేదిక




గార్ల, ఆగస్టు 31 (ప్రభాత గమనం):

గార్ల మండలంలోని ఐదో షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతుల భూములను నష్టపరిచేలా చేపడుతున్న మున్నేరు--పాలేరు అనుసంధాన కాలువ నిర్మాణం, భూసేకరణ ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు, న్యాయవాది విశ్వ జంపాల డిమాండ్ చేశారు. గిరిజనుల హక్కులను, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా భూసేకరణకు ముందుకు వెళ్లడం సరికాదని అన్నారు. ఈ మేరకు సోమవారం గిరిజన రైతులు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గార్ల మండల ప్రజావాణిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ఫిర్యాదు సమర్పించారు. విశ్వ జంపాల మాట్లాడుతూ.. సుమారు రూ.204 కోట్ల వ్యయంతో 9.6 కిలోమీటర్ల మేర చేపడుతున్న అనుసంధాన కాలువ వల్ల గార్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందే పరిస్థితి లేదని ఆరోపించారు. గిరిజన ప్రాంతంలోని భూములను వినియోగించుకుని మైదాన ప్రాంతమైన పాలేరుకు నీటిని తరలించడం వల్ల స్థానికులకు ప్రయోజనం లేకపోగా, గిరిజనుల రాజ్యాంగబద్ధమైన హక్కులకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాలువ తవ్వకం, మట్టి దిబ్బల నిర్మాణం తదితర పనులతో 600 ఎకరాలకు పైగా సారవంతమైన పట్టా భూములు శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని విశ్వ జంపాల తెలిపారు. భూములు నష్టపోయే వారిలో సుమారు 90 శాతం మంది ఒక ఎకరం కంటే తక్కువ భూమి కలిగిన పేద గిరిజన రైతులేనని పేర్కొన్నారు. చిన్నచిన్న భూములపై ఆధారపడి జీవిస్తున్న రైతులు భూములను కోల్పోతే వారి జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింటుందని, అందువల్ల భూసేకరణ ప్రక్రియను పునఃపరిశీలించాలని కోరారు. ముల్కనూర్, గార్ల, బుద్ధారం, చంద్రగిరి గ్రామాల్లో గిరిజన గ్రామసభల విధానాలను సక్రమంగా అమలు చేయలేదని ఆయన ఆరోపించారు. ఆర్‌డీఓ కార్యాలయంలో రూపొందించిన తీర్మానాలను గ్రామసభ తీర్మానాలుగా చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. గిరిజన గ్రామసభల సమ్మతి, నిర్ణయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని, తీర్మానాల వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సామాజిక ప్రభావ అంచనా, పునరావాసం, పరిహారం వంటి ప్రక్రియలకు మినహాయింపులు ఇస్తూ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 07ను రద్దు చేయాలని విశ్వ జంపాల డిమాండ్ చేశారు. ఇటీవల నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో 95.24 శాతం మంది ప్రజలు మున్నేరు--పాలేరు అనుసంధాన కాలువను వ్యతిరేకించినట్లు తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ప్రాజెక్టు పనులను కొనసాగించరాదని, ప్రభావిత రైతులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. భూసేకరణ సర్వేల సమయంలో రైతులను, ప్రజా సంఘాల నాయకులను తెల్లవారుజామునే ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నారని విశ్వ జంపాల ఆరోపించారు. భారీగా పోలీసు బలగాలను మోహరించి భయాందోళనల మధ్య సర్వేలు నిర్వహించడం ప్రజాస్వామ్య పద్ధతులకు విరుద్ధమని అన్నారు. రైతులపై నిర్బంధాలు నిలిపివేసి, శాంతియుత వాతావరణంలో సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. మున్నేరు--పాలేరు అనుసంధాన కాలువకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 98, సామాజిక ప్రభావ అంచనా, పునరావాస ప్రక్రియలకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వు సంఖ్య 07లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో జరుగుతున్న భూసేకరణ సర్వేలు, భూసేకరణకు సంబంధించిన ప్రక్రియలను వెంటనే నిలిపివేయాలని కోరారు. గ్రామాల్లో మోహరించిన పోలీసు బలగాలను ఉపసంహరించి, ముందస్తు నిర్బంధాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గ్రామసభ తీర్మానాలపై వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. గిరిజనుల దీర్ఘకాలిక డిమాండ్‌గా ఉన్న ముల్కనూర్ మున్నేరు జలాశయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, సుమారు 45 వేల ఎకరాలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గిరిజన రైతుల భూములను కాపాడి, వారి రాజ్యాంగబద్ధమైన హక్కులకు రక్షణ కల్పించే వరకు తమ పోరాటం ఆగదని విశ్వ జంపాల స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సీపీఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యావతి, యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు సూత్రపు రాజు, తుడుం దెబ్బ నాయకులు డబ్బా రాములు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఇమ్మడి గోవింద్, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, మాగం లోకేష్, గిరిజన, బాధిత రైతులు బానోత్ రమేష్, సోమ శ్రీకాంత్, హనుమంతు, యాకుబాలి, శంకర్, మూడు హరి, కొప్పర్తి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందిని నియమించాలి

కేసముద్రం ఆగష్టు 31 (ప్రభాత గమనం):

మండల విద్యా వనరుల కేంద్రంలో 14 ఏళ్లుగా సేవలు అందిస్తున్న సమాచార నిర్వహణ సమన్వయకర్తలను క్రమబద్ధీకరించడంతో పాటు, వారి దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ సంఘం రాష్ట్ర ప్రతినిధులు ఈరోజు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని వారి స్వగ్రామమైన అర్వనపల్లిలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తౌటి నరేష్ మాట్లాడుతూ... వార్తాపత్రిక ప్రకటన ద్వారా, రిజర్వేషన్లు మరియు రోస్టర్ పద్ధతులను పాటిస్తూ, రాత పరీక్షలో సాధించిన ప్రతిభ ఆధారంగా పూర్తి పారదర్శకంగా జిల్లా పాలనాధికారి నేతృత్వంలోని ఎంపిక కమిటీ ద్వారా తాము ఎంపికయ్యామని తెలిపారు. అర్హత కలిగిన తమను క్రమబద్ధీకరించి, విద్యావనరుల కేంద్ర బాధ్యతలను అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రక్రియ పూర్తయ్యే వరకు నిర్దేశిత వేతన శ్రేణిని వర్తింపజేయాలని కోరారు. అలాగే ఉద్యోగులకు ఆరోగ్య రక్షణ పత్రాలు, భద్రతా బీమా, పదవీ విరమణ లబ్ధిలు అందించడంతో పాటు, పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ ఖాదర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గద్దల సుదర్శన్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తర్వాత భాగం



జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ ఫొటో అధికారిక కార్యక్రమాల వేదికలపై కనిపించకపోవడం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పట్టణంలో సోమవారం నిర్వహించిన పలు అభివృద్ధి కార్యక్రమాల వేదికపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫొటోలు ఏర్పాటు చేసినప్పటికీ.. జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ ఫొటో లేకపోవడం రాజకీయంగా ఆసక్తిని రేపుతోంది.కేసముద్రం పట్టణంలో మున్సిపాలిటీ భవన నిర్మాణానికి, మూడు మండలాల నూతన తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపనతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం, నారాయణపురం గ్రామ రైతులకు పట్టా పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన వేదికపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ తదితరుల ఫొటోలను ఏర్పాటు చేశారు. అలాగే బీఆర్ఎస్‌కు చెందిన రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ఫొటోలు సైతం వేదికపై కనిపించాయి. అయితే అదే జిల్లాకు చెందిన మంత్రి కొండా సురేఖ ఫొటో మాత్రం లేకపోవడం చర్చకు దారితీసింది.ఇటీవల గూడూరు మండల కేంద్రంలో నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలోనూ మంత్రి కొండా సురేఖ ఫొటో ఏర్పాటు చేయలేదనే చర్చ జరిగింది. తాజాగా కేసముద్రం కార్యక్రమంలోనూ ఇదే పరిస్థితి కనిపించడంతో ఈ అంశం మరోసారి తెరపైకి వచ్చింది.ఒకే జిల్లాలో వరుసగా అధికారిక కార్యక్రమాల వేదికలపై జిల్లా మంత్రికి సంబంధించిన ఫొటో కనిపించకపోవడంపై స్థానిక రాజకీయ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది కేవలం నిర్వాహకుల పొరపాటా? లేక మరేదైనా కారణముందా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత రాఖీ పౌర్ణమి సందర్భంగా మంత్రి సురేఖ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టడంతో ఇద్దరి మధ్య నెలకొన్న రాజకీయ విభేదాలు సద్దుమణిగినట్లేనని చర్చ జరిగింది.అలాంటి సమయంలోనే తాజాగా మరో అధికారిక కార్యక్రమంలో మంత్రి సురేఖ ఫొటో లేకపోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని పెంచింది. దీంతో గత పరిణామాలు సమసిపోయాయనే భావనకు తాజా ఘటన భిన్న సంకేతాలిస్తున్నదా? అన్న చర్చ కూడా మొదలైంది.అయితే మంత్రి ఫొటోను ఏర్పాటు చేయకపోవడానికి గల కారణాలపై కార్యక్రమ నిర్వాహకుల నుంచి ఇప్పటివరకు స్పష్టమైన వివరణ వెలువడలేదు. అధికారికంగా కారణం వెల్లడైతేనే ఈ వ్యవహారంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# హోరెత్తిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

- హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం....
- మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మండిపాటు
- సెప్టెంబర్ 2 నుండి 8 వరకు నిరసన కార్యక్రమాలు
- జయప్రదం చేయాలని పిలుపు



గార్ల, ఆగస్టు 31 (ప్రభాత గమనం) :

కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, నెరవేర్చని అబద్ధపు హామీలను ఎండగడుతూ సమరశంఖం పూరించాలని ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ బాధ్యురాలు, మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం గార్ల మండల కేంద్రంలోని వర్తక సంఘ భవనంలో పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో నిర్వహించబడింది.?ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి హరిప్రియ నాయక్ మాట్లాడుతూ... పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాట కార్యాచరణను ఉధృతం చేయనున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్, వెయ్యి రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చకుండా ప్రజలను దారుణంగా మోసం చేసిందని తీవ్రస్థాయిలోధ్వజమెత్తారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వంపై తిరగబడాల్సిన సమయం వచ్చిందని ఆమె వ్యాఖ్యానించారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2వ తేదీ నుండి 8వ తేదీ వరకు తెలంగాణవ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలోనూ, మండల కేంద్రంలోనూ కాంగ్రెస్ మోసాలను పల్లె పల్లెనా ఎండగడుతూ ప్రజలను చైతన్యపరచాలని దిశానిర్దేశం చేశారు.ఈ మోసపూరిత ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఒక పోరాట సైనికుడిలా ముందడుగు వేయాలని ఆమె ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు లక్కినేని సురేందర్, నాయకులు శీలంశెట్టి రమేష్, బుడగ మురళి, మహమ్మద్ ఖదీర్, రాందాస్, బాలు, హరిలాల్, మర్రిగూడెం వెంకటేశ్వర స్వామి, మాజీ అధ్యక్షుడు శ్రీనాథ్, అనిల్, పాషా, వెంకటేష్, విజయ్, జాకు రాములు, ఉమేష్, దేశ్పాక మురళి, నునావత్ నరసింహ, ఉపేందర్ రావులతో పాటు ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నుండి తరలివచి-్చన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.